## కాలుష్యంపై పోరాటం..మంత్రి దామోదరను కలిసిన బాధితులు

**పటాన్‌చెరు, జూలై 1,ప్రభాతవార్త:** జిన్నారం మండల పరిధిలోని గడ్డ పోతారం కాజిపల్లి కిష్టాయిపల్లి ఆలీనగర్, గండిగూడెం గ్రామాల్లో నెలకొన్న పరిశ్రమలు విడుదల చేసే కాలుష్య వ్యర్థ జలాల కారణంగా గాలి,నీళ్లు పర్యావరణం పూర్తిగా కలుషితంగా మారి అనారోగ్యం పాలవుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించారు. ఈ పరిశ్రమలు కనీస పర్యావరణ నిబంధనలు కూడ పాటించకుండా తమ అనారోగ్య సమస్యకు ప్రధాన కారణమవుతున్నారంటూ సోమవారం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి తమ సమస్యలను వివరించారు. పర్యావరణం విషయంలో నిబంధనలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తమ గ్రామాల పరిధిలో మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం కలుషిత ప్రబావిత గ్రామాలకు మంజీర నీళ్లను అందించాలని కోరారు. అంనతరం టీజీపీసీబీ అధికారులను కలిసి పరిశ్రమల కాలుష్య సమస్యలపై వివరించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు దండే రమాకాంత్, సయ్యద్, రయిస్,కుమార్‌యాదవ్, అరికల మహేష్, మహ్మద్ హుస్సేన్, అరికల సురేష్, యెనగండ్ల రాజు, ఆకుల కిరణ్, గద్దె బాలు, కొండా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రసాభాసగా మాదారం గ్రామసభ

### కంకర క్రషర్ల నుండి కాపాడాలని గ్రామస్తుల ఆందోళన

**పటాన్‌చెరు, జూలై 1,ప్రభాతవార్త:** జిన్నారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో సోమవారం గ్రామసభ రసాబాసగా జరిగింది. ఈ కార్యక్రమంలో కంకర క్రషర్ల ఇబ్బందిలపై గ్రామ ప్రజలు ఆందోళన నిర్వహించారు. ఇప్పటికే తమ గ్రామంలో ఉన్న కంకర క్రషర్ల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని, ఇప్పుడు అధికారులుమరోసారి నూతన కంకర క్రషర్లను ఏర్పాట్లు చేస్తుండటం, టెండర్లు వేయడానికి ముందుకు రావడం సిగ్గుచేటన్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు గ్రామస్థాయి నుండి మండల జిల్లా, రాష్ట్ర కేంద్రాల వరకు వినతి పత్రాలను అందచేసిన తూతూ మంత్రంగా చర్యలు తప్ప శాశ్వత పరిష్కారాలను చూపడం లేదన్నారు. ఇక నూతన క్రషర్లను నిలిపివేయాలని కోరుతూ మండల, జిల్లా కేంద్రాల్లో వినతి పత్రాలను ఇచ్చేందుకు గ్రామ సభలో తీర్మానించినట్లు తెలిపారు. అధికారులు ఇప్పటికైన స్పందించి కంకర క్రషర్ల నుండి తమ గ్రామాన్ని కాపాడాలని కోరారు. లేనియెడల భారీ ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రజావాణిలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని అధికారులు శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహిరించడంతోపాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండ ఎప్పటికప్పుడు పరిశీలిస్తు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ,డిఅర్‌డిఓ పిడి జయదేవ్ ఆర్యా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలపై దృష్టి సారించాలి

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జూలై1 ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజావాణిలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రధాన ధ్యేయమని, తమ పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశీలించడం జరుగుతుందని, లేని పక్షంలో పరిష్కారం కాని సమస్యపై లబ్ధిదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలు 53, డబుల్ బెడ్‌రూం ఇండ్లు 17, పింఛన్లు 36, ఉపాధి ఉద్యోగ అవకాశాలు 5, ఇతర సమస్యలు 96 మొత్తం 197 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**పోలీసు ప్రధాన కార్యాలయంలో...**

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బాలస్వామి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ బాలస్వామి సూచించారు. తూప్రాన్ మండలం హైదర్ గూడ గ్రామానికి చెందిన కేషమైన ఆండాలు తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని ఫిర్యాదుచేయగా, చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయాలని తూప్రాన్ సీఐకి సూచించారు. అలాగే శివ్వంపేట మండలం లింగోజిగూడ గ్రామానికి చెందిన దొంతి సుజాత తన పాలివారు తమకు రావాల్సిన భూమి భాగం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ పట్టా భూమిని దునున్నతున్నారని ఫిర్యాదు చేయగా, చట్ట ప్రకారం ఫిర్యాదికి న్యాయం చేయాలని శివ్వంపేట ఎస్ఐకి ఎస్పీ బాలస్వామి సూచించారు.

## సిద్దిపేట జిల్లా విద్యాధికారిగా హిమబిందు



డిఐఈఓకు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**కొండపాక, జూలై 1, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విధ్యాధికారిగా సోమవారం హిమబిందు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ భవన సముదాయంలోని ఆమె కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షుడు గాదె వెంకన్న, జిల్లా నాయకులు గుండ్లపల్లి సత్యనారాయణ, అశోక్ అమెను కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో రెండవ సారి డిఐఈఓగా పదవి బాధ్యతలు చేపిట్టినందుకు సంతోషంగా ఉందని, సిద్దిపేట జిల్లాను ఇంటర్మీడియట్ విద్యలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నట్లు వారు తెలిపారు.ట

## మంత్రి కొండా సురేఖను కలిసిన చక్రధర్‌గౌడ్

**సిద్దిపేట రూరల్, జూలై 1, ప్రభాతవార్త :** దేవాదాయ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను హైదారాబాద్‌లోని అమె స్వగృహంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు, ఫస్ట్ ఫార్మర్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం సిద్దిపేట నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారు.



మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిసిన చక్రధర్‌గౌడ్

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జూలై 1 ప్రభాతవార్త:**

సమర్థవంతమైన పాలనే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలని, క్షేత్రస్థాయి పర్యటన అధికారులు సమయ పాలన పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క క్షేత్రస్థాయి అధికారి జాబ్ చార్ట్ తప్పనిసరిగా పాటించాలని, సోమవారం తప్పితే మిగితా రోజులన్నీ క్షేత్రస్థాయి ఆకస్మిక పర్యటనల లోనే ఉండాలన్నారు. కలెక్టరేట్ ప్లాస్టిక్ రహిత కలెక్టరేట్‌గా అధికారులందరూ గ్లాస్, స్టీల్ వాటర్ బాటిల్‌ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, తాగునీటి కోసం వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఏ సమావేశంలో అయిన ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ నిషేధమని తెలిపారు. కలెక్టరేట్‌లో ఈ ఆఫీస్ విధంగా అమలు జరుగుతుందని, ఈ ఆఫీస్ ద్వారా అన్ని శాఖ ఫైల్స్ సర్యులేట్‌కు ఆగస్టు 15వ తేదీ డెడ్‌లైన్ అని, జూన్ 3వ తేదీ నుండి ఎంపిక చేయబడిని 16 శాఖలతో ఈ ఆఫీస్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ ఆఫీస్ ద్వారా అన్ని వివిధ శాఖలకు సంబంధించిన ఫైల్స్ పంపించాలన్నారు. ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో వారి వారి శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు అందించడానికి చిత్తశుద్ధితో పని చేయాలని, ఇందుకుగాను క్షేత్రస్థాయి అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారుల పర్యటనలు ప్రత్యేకంగా ప్రొఫార్మా ఇవ్వడం జరుగుతుందని, రేపు సాయంత్రం వరకు ఈ ప్రొఫార్మా నింపి అందించాలని చెప్పారు. ముఖ్యంగా ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో కనబడటం లేదని గుర్తించడం జరిగింది. సోమవారం మినహా మిగతా రోజులన్నీ క్షేత్రస్థాపి పర్యటనలోనే ఉంటానని, ఏ ఒక్క అధికారి అయిన విధుల పట్ల అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీరామ్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విజయలక్ష్మీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని

## రైతుభరోసా ఆదర్శంగా ఉండేందుకే రైతుల సలహాల స్వీకరణ

### జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని

**జోగిపేట, జులై 1, ప్రభాతవార్త:** రైతు భరోసాను మరింత సమగ్రంగా అందరికీ ఆదర్శవంతంగా ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని, అందులో భాగంగానే రైతులనుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని తెలిపారు. సోమవారం అందోలులోని కోపరేటివ్ సొసైటీ భవనంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మరింత మేలు చేసే విధంగా ఏవిధంగా రైతు భరోసా ఇస్తే బాగుంటుందనే విషయమై రైతులు తమ అభిప్రాయాలను వివరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ తమ అభిప్రాయాలను తెలియచేశారు. కాగా, వీటిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి వాటిని ఉన్నతాధికారులకు పంపుతామని, ఇలా రైతులందరి అభిప్రాయాల ఆధారంగా ఏరకంగా రైతుభరోసా అమలు చేస్తే బాగుంటుందనే విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అందోలు సొసైటీ అధ్యక్షులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మండల వ్యవసాయ శాఖ ఏడిఏ అరుణ, ఏవో విజయరత్న, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ మల్లేశం, సొసైటీ కార్యదర్శి నర్సింలు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## 'గృహజ్యోతి' బోగస్ పథకం

### -ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్, జులై 1 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా అమలుచేసిన గృహజ్యోతి పథకం బోగస్ పథకం అని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి విమర్శించారు. సోమవారం ఎంపిపి దాసరి అమరావతి శ్యాంమనోహర్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. గృహజ్యోతి పథకంవల్ల అందరికి సమన్యాయం జరగడం లేదని, ఒక ఇంటికి 200 యూనిట్లు దాటి 201 యూనిట్ పడితే మొత్తం 201 యూనిట్లకు డబ్బులు తీసుకుంటున్నారని, ఇది ఒక బోగస్ పథకం అన్నారు. విద్యుత్ అధికారులు సైతం విద్యుత్ నిరంతరాయంగా ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, గత ప్రభుత్వంలో వచ్చిన విధంగా 24 గంటల కరెంటు ఎందుకు రావడంలేదన్నారు. అనంతరం వివిధ శాఖల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పంగ మల్లేశం, వైస్ ఎంపిపి బెల్దె కృష్ణాగౌడ్‌తో పాటు ఎంపిడిఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి



ఉపాధ్యాయుల చుట్టూ చేరి ఏడుస్తున్న విద్యార్థులు

## మా మంచి మాస్టారు...మీరు ఎక్కడికి వెళ్లొద్దు

### కన్నీరు పెట్టిన విద్యార్థులు

**చేర్యాల, జూలై 1, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు,విద్యార్థుల మధ్య ఉండే అనుబంధానికి ప్రతీకగా నిలిచిన సంఘటన ఆకునూరు గ్రామంలో అందరి దృష్టిని ఆకర్షించింది.సార్ మీరు ఎక్కడికి పోవద్దు మాతోనే ఉండాలి.మీరే మాకు పాఠాలు చెప్పాలి.మీరులేని ఈ బడికి మేము రాం..అంటూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను పట్టుకుని విద్యార్థులు కన్నీరు పెట్టారు.సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు ప్రాథమిక పాఠశాలలో 123 మంది విద్యార్థులు ఉండగా, ఇంచార్జీ హెచ్‌ఎం సందిటి సులోచన,ఉపాధ్యాయులు తాటికొండ యాదయ్య, గొటి బుచ్చయ్య,అక్కెనపల్లి ఇంద్రసేనరెడ్డి,ఉప్పల భాస్కర్,కామిడి రత్నమాల పని చేస్తున్నారు.వీరిలో ఒక ఉపాధ్యాయుడు మేడిచెల్మి ఆయోధ్యకు ప్రమోషన్ రావడంతో ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు. మిగతా వారందరూ ఎనిమిది సంవత్సరాల దాటడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీపై వెళ్ళాల్సి ఉంది.ఇన్నేళ్లుగా విద్యార్థులతో ఉపాధ్యాయులు ఒక కుటుంబ సభ్యులుగా మెదిలి బదిలీపై వెళ్తుండగా విద్యార్థులు ఒక్క సారిగా కన్నీరు పర్వతమయ్యారు.తమను విడిచి వెళ్ళోద్దు అంటూ ఉపాధ్యాయులను పట్టుకుని ఏడ్చారు.ఉపాధ్యాయులు పాఠశాలకు,విద్యార్థులకు చేసిన సేవలను గుర్తు చేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్,పాఠశాల చైర్మన్ తోళ్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి : ఎంపిపి

**కొండపాక, జూలై 1, ప్రభాతవార్త :** గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడలని ప్రత్యేకాధికారులను, పంచాయతీ కార్యదర్శులను ఎంపిపి మంచాల అనసూయ కనకరాములు కోరారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఆమె లధ్యక్షతన పలు శాఖాల అధికారులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకొవాలని కోరారు. సర్పంచులు వచ్చే వరకు గ్రామాలల్లో ఎలాంటి సమస్యలు లేకుండా క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచే బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. వన మహోత్సవం, మిషన్ భగీరథ పైపులైన్‌లు సవ్యంగా ఉండేలా చూసుకోవాలని, వర్షా కాలంలో పరిశుభ్రమైన తాగు నీటిని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకొవాలని కోరారు. దోమల నిరవారణ కోసం ఫాగ్ మిషన్‌లను ఉపయోగించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, వివిధశాఖల అధికారులు, ఎంపిటీసిలు పాల్గొన్నారు.



సమావేశానికి హజరైన పంచాయతీ కార్యదర్శులు

## పదవులు శాశ్వతం కాదు..ప్రజా సేవా ఎల్లప్పుడూ ఉంటుంది

### మండల సర్వసభ్య సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**చిన్నకోడూరు, జూలై 1, ప్రభాతవార్త :** పదవులు శాశ్వతంకాదు..ప్రజాసేవా ఎల్లప్పుడూ ఉంటుందని.. చరిత్రలో నిలిచే పనులు ఎన్నో చేసిన ఘనత మీకే దక్కుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు.చిన్నకోడూరు మండల చివరి సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటకు సాగునీటి కల సాకారం అయింది మీ హయాంలోనేనని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా ఐదేళ్లు కష్టపడి ప్రజలకు సేవలను అందించారని పేర్కొన్నారు. కాళేశ్వరం నీళ్లను రైతులకు రెండుపంటలకు అందించిన గొప్ప అవకాశం మీ హయాంలోనే జరిగిందన్నారు. పదవులు ఎవరికి శాశ్వతంకాదని ఎవరైనా మాజీలు కావాల్సిందేనని తెలిపారు. ఎప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజా సంబంధాలను కొనసాగిస్తూ ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఐదేళ్ల కాలంలో గ్రామాల అభివృద్ధి కోసం మీరు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజా శర్మ, ఎంపిపి ఉపాధ్యక్షులు కీసర పాపయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ నముండ్ల రామచంద్రం, పిఎసిఎస్ చైర్మన్లు కనకరాజు, సదానందంగౌడ్, ఎంపిటిసిలు పానుగంటి శారదరమేష్, జమున ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపిటిసిల పదవి కాలం ముగిస్తుండడంతో శాలువాలతో వారిని హరీష్‌రావు ఘనంగా సన్మానించారు.



ఎంపిటిసిలతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన హరీష్‌రావు**

చిన్నకోడూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు ఓపీ, ఏఎన్సీ చెకప్స్, ఫార్మసీలో అందుబాటులో ఉన్న మందులు, డయాగ్నోస్టిక్ సేవలు అందిస్తున్న తీరును పరిశీలించారు. డెంగ్యూ, మలేరియా లాంటి విషజ్వరాలు ప్రభలే అవకాశం ఉంటుందని అవసరమైన మందులు,ల్యాబ్ పరికరాలు, రసాయనాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉచిత పరీక్షలు నిర్వహించే డయాగ్నోస్టిక్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అయన వెంట డాక్టర్, బిఆర్ఎస్ మండల



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

## ప్రభుత్వ భూములను కాపాడాలి

**వెల్దుర్తి, జూలై 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను కాపాడాలని, సర్వే నెంబర్ 23, 32లలో భూములు అన్యాక్రాంతం అయ్యాయని వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్‌లు సోమవారం మెదక్‌లోని కలెక్టరేట్‌లో కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహేష్, ఆరెగూడెం ఉప సర్పంచి బాల మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లేశం, శివ్వాగౌడ్, వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ దండు రాములు, యాదగిరి, కుమార్, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

**సిద్దిపేట అర్బన్, జూలై 1, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ విడుదలచేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై నిరుద్యోగ జేఏసీ ఉద్యమ నాయకుడు మోతీలాల్‌నాయక్ చేస్తున్న ఆమరణ నిరాహారదీక్షకు మద్దతుగా సోమవారం సిద్దిపేటలోని జిల్లా గ్రంధాలయం ఎదుట నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. డిఎస్సీని 3 నెలలు వాయిదా వేయాలని గ్రూప్ పోస్టులు పెంచాలని, 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని నినాదాలు హోరెత్తించారు. అనంతరం నిరుద్యోగులు మాట్లాడుతూ డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నవారు ఎక్కువగా ఉన్నారని ఈసారి టెట్ పాసైన వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున వారికి చదువుకునేందుకు కనీసం మూడు నెలల సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 25 వేల మెగా డీఎస్సీ నిర్వహించాలన్నారు. గ్రూప్-2,3లలో ఉద్యోగల సంఖ్య పెంచాలన్నారు. నిరుద్యోగుల సమస్యలపై ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పందించి వెంటనే సిఎంతో మాట్లాడి నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో పెద్ద యెత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

## పోలీసుస్టేషన్‌కు చేరిన బస్సు పంచాయితీ

**కంగ్టి, జూలై 1 ప్రభాతవార్త:** మండల కేంద్రం నుంచి నారాయణఖేడ్‌కు బయలుదేరుతున్న టీఎస్ 15,3910 నెంబరుగల బస్సు కండక్టర్, మోనికను ప్రయాణీకులు నడుము దొడ్డి రఘు దురుసుగా ప్రవర్తించాడని కండక్టరు మోనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కంగ్టి ఏఎస్ఐ నారాయణ తెలిపారు. సోమవారం బస్టాండ్‌లో గంటల తరబడి బస్సులు నిలపడంతో దూరం వెళ్లడానికి ఆటంకం కలిగించిందని ప్రయాణీకులు కండక్టర్‌పై కొందరు తిరగబడ్డారు. వారిలో నడుము దొడ్డి రఘు దురుసుగా మాట్లాడారని కండక్టరు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రోజు కంగ్టి నుంచి దూర ప్రాంతాలకు వెళ్లాలనే ఆలోచనలో మాట్లాడటం జరిగిందని ప్రయాణికులు తెలిపారు. బస్ డ్రైవర్ కండక్టర్‌లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తోటిప్రయాణీకులు తెలిపారు. కంగ్టి రూట్లో బస్సు డ్రైవర్లు, కండక్టర్లు తమ ఇష్టానుసారంగా నడుస్తూ ప్రయాణీకులకు ఇష్టానుసారంగా వ్యవహరించడం సరైంది కాదని ప్రయాణీకులు తెలిపారు. ఈ విషయంలో రఘుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏ.ఎస్.ఐ. నారాయణ తెలిపారు.

## బకాయి వేతనాలు చెల్లించండి

**అల్లాదుర్గం, జులై 1, ప్రభాతవార్త:** 7 మాసాలుగా వేతనాలు అందక పస్తులుంటున్నామని, తమకు బకాయి వేతనాలు అందించాలని పారిశుద్ధ కార్మికులు సోమవారం ఎంపిడిఓ శంకర్‌కు వినతి పత్రం అందచేశారు. కార్మికులకు బకాయి వేతనాలు అందించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బసవరాజ్, కోశాధికారి నరసమ్మలు సూచించారు. కార్యక్రమంలో పారిశుధ్యకార్మికులు సంగమేశ్వర్, బాబు,వెంకటేష్, రమేష్, పెంటయ్య, అంజ్య, దుర్గయ్య, సాయిలు, రాములు, శ్రీను, బేతయ్య, మల్లేశం, శేఖర్, యాదయ్య, బిక్షపతి,, రాములు, ప్రభు, సురేషు, బాలరాజు పాల్గొన్నారు.

### ఎంఎన్ఆర్ వసతిగృహం సమస్యలు పరిష్కరించాలంటూ

## ఎంబివిపి ఆధ్వర్యంలో విద్యార్థుల ఆందోళన

**సంగారెడ్డి మున్సిపాలిటి జూలై 1, ప్రభాతవార్త:** సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామపరిధిలోని ఎంఎన్ఆర్ కళాశాల వసతిగృహంలోని విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ సోమవారం ఎబివిపి విధ్యార్థి సంఘం నాయకులు ఎంఎన్ఆర్ కళాశాలవద్ద అందోళన నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని విన్నవించినా పట్టించుకోవడం లేదని, సౌకర్యాలపై ఫిర్యాదు చేసిన విద్యార్థులపై కక్షసాధింపుచర్యలు మానుకోవాలని వారు డిమాండ్‌చేశారు.విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్‌చేశారు.ఆందోళన చేస్తున్న విధ్యార్థి నాయకులు కళాశాల లోపలికి ప్రవేశించి అద్దాలను,ఫర్నిచర్‌ను ధ్వంసంచేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని అందోళన చేస్తున్న వారికి నచ్చచెప్పారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి : ఎమ్మెల్యే

**మనూర్, జూలై 1, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండలపరిధిలోని బోరంచ గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన కె.అంజిరెడ్డి పదవీ విరమణ పొందడంతో సోమవారం సన్మానసభ నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై హెచ్‌ఎంను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి అనుపమరెడ్డి, మాజీ సర్పంచ్ దిగంబర్‌రెడ్డి, నారాయణ, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి, మహేష్ కుమార్, సిహెచ్ నర్సప్ప, నర్సింలు, ప్రసన్న కుమార్, మధుసూదన్‌రెడ్డి, జీవన్‌రాథోడ్, పాండురంగరెడ్డి, పాల్గొన్నారు.

## రాయిపల్లిలో ఎస్‌బిఐ దినోత్సవం

**మనూర్, జులై 1, ప్రభాతవార్త:** మండలంలోని రాయిపల్లిలోని ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్‌బిఐ దినోత్సవాన్ని ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బ్యాంక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భవిష్య భారత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు ప్రతీకలు -మర్రి నిరంజన్ రెడ్డి



**ఆదిభట్ల జూలై1,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెంట్ మండలంలోని బండరావిరాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ,పోచమ్మ ఆలయం నిర్మాణానికి సహకారం కోసం ఆయన కమిటీ సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డిని కలవడం జరిగింది.ఇందుకుగాను మరి నిరంజన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ 50వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయం అన్నారు.ఈ దేవాలయానికి నా వంతుగా సహకారం అందించినందుకు నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బండరావిరాల గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో పార్ట్‌టైం ఉద్యోగులకు ఇంటర్వ్యూలు

**యాచారం జూలై1,ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పార్ట్ టైం టీచర్ ఉద్యోగాలకు మంగళవారం (నేడు) చైతన్యపురిలోని సరూర్‌నగర్ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఆర్‌సిఒ నాగకళ్యాణి ఓ ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో సరూర్ నగర్ మెట్రో పిల్లర్ నెంబర్ 1570 ఎదురుగా ఉన్న సరూర్ నగర్ జూనియర్ కాలేజీలో ఉదయం 10 గంటలకు హాజరు కావాలసిందిగా కోరారు.

## తైబజార్ వేలం పాట రూ.10.05 లక్షలు



వేలం పాట నిర్వహిస్తున్న కమిషనర్ వసంతరెడి

**ఆమనగల్లు, జూలై01, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తైబజార్ హక్కుల కొరకు సోమవారం వేలం పాట నిర్వహించారు. ఆమనగల్లుకు పట్టణానికి చెందిన తాళ్ళ జగన్ అత్యధిక వేలం పాడి రూ.10.05లక్షలకు జూలై 01 నుండి 31 మార్చి 2025వరకు తైబజార్ హక్కులు పొందారు. మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో కమీషనర్ వసంతరెడ్డి అధ్యక్షతన జరగగా ఛైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ ఛైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్‌మెంబర్ల సమక్షంలో వేలం పాట నిర్వహించారు. దాదాపు 24 మంది తైబజార్ హక్కుల కోసం పోటీపడ్డారు. రెండు గంటల పాటు కొనసాగిన వేలం తాళ్ళ జగన్ అత్యధికంగా రుసుం పాడి హక్కులు సాధించారు. కాగా గత సంవత్సరం 12 మాసాలకు గాను రూ.12.50లక్షలు ఆదాయం రాగా, ఈఏడాది 9 నెలల కాలపరిమితికిగాను 10.05 లక్షలు పలికింది. ఎన్నికల కోడ్ ఉన్నందున తైబజార్ వేలం పాట మూడు నెలలు వాయిదా పడిన విషయం పాఠకులకు తెలిసిందే.

## 12న పూరీ జగన్నాథ రథయాత్ర



ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వహకులు

**ఆమనగల్లు, జూలై01, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జగన్నాథ్ రథయాత్ర జూలై12న ఆమనగల్లు పట్టణంలో అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. సోమవారం స్థానిక హనుమాన్ దేవాలయంలో రథయాత్ర నిర్వహణపై ప్రత్యేక చర్చ జరిపారు. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల నుండి భక్తులు పాల్గొంటారని చెప్పారు. ఈసంధర్బంగా జూలై12న జరిగే పూరీ జగన్నాథ రథయాత్ర జరిగే తీరు, చేపట్టవలసిన కార్యచరణ, విజయవంతం చేయడం దానిపై చర్చించారు. అయ్యప్పకొండ నుండి ప్రధాన రహదారి మీదుగా కొనసాగించి శ్రీకన్యకపరమేశ్వరి ఆలయం వరకు రథయాత్ర కొనసాగించేలా చర్యను రూపొందించారు. ఈమేరకు పాపిశెట్టి రాము అధ్యక్షతన జరిగిన ప్రచార కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో తల్లోజు వెంకటయ్య, వీరబొమ్మ రాం మోహన్, ముక్కెరి కృష్ణయ్య, మోహన్‌రెడ్డి, శ్రీపాల్, దాస్యం వంశీ, హిందూ శ్రీశైలం, బాలాజీ, బావండ్ల అంజయ్య, గుర్రం భద్రయ్య, గోరటి భరత్, మహేశ్, మస్న మురళీధర్, టిల్లు యాదవ్, లండం మల్లేశ్, మాధవాచారి పాల్గొన్నారు.

## మర్పల్లిలో ప్రజావాణికి 8 దరఖాస్తులు

**మర్పల్లి జూలై 1 ప్రభాతవార్త :** మర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8దరఖాస్తులు వచ్చాయని రెవెన్యూకు సంబంధించి 5,ఎంపిడివోకు సంబందించి 3 దరఖాస్తులు వచ్చాయని ఎతాసిల్దార్ గణేష్,ఎంపీడీవో రాజ మల్లయ్యలు తెలిపారు ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేశారు. ఈసమావేశంలో సూపర్డెండ్ కృష్ణారావు,ఎంపీఓ సునిల్‌కుమార్,ఏపీఎం మధుకర్,అగ్రికల్చర్ అధికారి వసంతు ఏపీవో అంజిరెడ్డి ,డాక్టర్‌హారీప్రియ,ఏఈ ఆఫీసర్, తదితర శాఖల అధికారులు పాల్గోన్నారు.

## ప్రజావాణిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిడిఓ పాండు



ప్రజావాణిలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

**పూడూరు, జూలై 1, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ పాండు పేర్కొన్నారు.పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్విహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ప్రజలనుండి వచ్చే పిర్యాదులను ఆయా శాఖలకు రిఫర్‌చేసి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దారు రమాదేవి,ఏఓ తులసీరాం,ఎపిఓ రాములు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్**



విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సంఘం నాయకులు, రైతులు

**షాబాద్, జూలై 1, ప్రభాతవార్త :** మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలో విద్యుత్ కార్యాలయం ముందు విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండలంలోని బొబ్బిలిగామ, షాబాద్, అంతిరెడ్డిగూడ, కేశవగూడ, నాగర్‌గూడ, మల్లారెడ్డిగూడ తదితర గ్రామాల్లో రైతులు విద్యుత్ లూప్‌లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంచెలు, ఆన్‌ఆఫ్ సిస్టంలు పనిచేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను సంబంధిత లైన్‌మెన్‌ల దృష్టికి తీసుకుపోతే డబ్బులు ఇస్తేనే పనులు చేస్తామని డిమాండ్ చేసినట్లు ఆయన ఆరోపించారు. సంబంధిత అధికారుల క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించి బాధ్యులైన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, కార్యదర్శి కృష్ణ, కోశాధికారి చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, జూలై 1, (ప్రభాతవార్త) :** ప్రయాణీకుల సౌలభ్యమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగానే షాద్‌నగర్ డిపోకు నూతనంగా బస్సులను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ డిపో ఆవరణలో నూతనంగా వచ్చిన ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషశ్రీ డిపో అధికారులు, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ డిపోకు మొత్తం 17 బస్సులు మంజూరు చేయడం జరిగిందని అందులో 9 బస్సులను ప్రారంభించామని అన్నారు. అదేవిధంగా మిగతా బస్సులు సిద్దంగా ఉన్న డిపోలో తగిన సిబ్బంది లేనందున కొంత జాప్యం జరిగిందని ఆసమస్యను సహితం త్వరలోనే తీర్చేవిధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో రద్దయిన బస్సులను పునరుద్దరించడంతో పాటు కొత్త రూట్లో ప్రయాణీకుల కోసం బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిపోలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారిస్తామని వారికి తెలిపారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన చేగూరు - బుట్టోనిగూడ బస్సులో ఎమ్మెల్యే చేగూరు వరకు ప్రయాణం చేసి తోటి ప్రయాణీకుల కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, యువజన నాయకుడు అందెమోహన్, కాంగ్రెస్ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, అధికారులు, మహిళ కండక్టర్లు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ విద్యాలయం వద్ద తల్లిదండ్రుల ఆందోళన

**శామీర్‌పేట, జూలై 1, ప్రభాతవార్త**

శామీర్‌పేట,బాబగూడ గ్రామాల సమీపంలోని శాంతినికేతన్ విద్యాలయం (రెసిడెన్షియల్ స్కూల్) వద్ద విద్యార్థుల బాధిత తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులను పిఇటి, వార్డెన్ వేధింపులకు గురి చేస్తూ బెదిరిస్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. సోమవారం శామీర్‌పేట, బాబగూడ గ్రామాల సమీపంలో ఉన్న శాంతినికేతన్ విద్యాలయం (రెసిడెన్షియల్ స్కూల్)లో ఇటీవల స్కూల్‌లో చేరిన విద్యార్థిపై దాడులకు దిగుతున్నారని, కొందరు విద్యార్థులతోనూ కూడ ఇబ్బందులు పడుతున్నారని పిల్లలు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ఇద్దరు విద్యార్థులు వేధింపులు భరించలేక స్కూల్ గోడల నుంచి దూకి రోడ్డుకు చేరుకుని కొందరిని అడిగి లిఫ్ట్‌ల ద్వారా ఇళ్లకు వెళ్లటం జరిగిందన్నారు. విద్యార్థులను చెప్పా చేయకుండ స్కూల్ నుంచి ఎందుకు వచ్చారని తల్లిదండ్రులు ప్రశ్నించగ స్కూల్ పిఇటి, వార్డెన్ వేధిస్తున్నారని, బెదిరింపులకు గురిచేశారని, మానసికంగ వత్తిడిలకు గురవుతున్నామని పిల్లలు ఇద్దరు పేర్కొనటం జరిగిందని వారి తల్లిదండ్రులు పేర్కొన్నారు. స్కూల్‌లో సరైన భోజనం కూడ ఇవ్వటం లేదని, ఎవరు పట్టించుకోవటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే పాఠశాల నుంచి పారిపోయి వచ్చామని పిల్లలు తెలుపారని తల్లిదండ్రులు పేర్కొన్నారు. మా పిల్లలకు అడ్మిషన్ ఇచ్చిన సమయంలో చెప్పిన విధంగ సౌకర్యాలు కూడ అరకొరగ ఉన్నాయని, డబ్బులు మాత్రం కట్టించుకున్నారని, ఆ తరువాత విద్యార్థుల గురించి పట్టించుకోవటం లేదని వారి తల్లిదండ్రులు పేర్కొన్నారు. పిల్లలను పిఇటి,వార్డెన్, మరి కొందరు తోటి పిల్లలు కూడ కొట్టటంతో గాయాలు ఉన్నాయని, ఈ స్కూల్‌లో తాము చదవలేమని బ్రతకమని చెపుతున్నారని, పిల్లలను శరీరంపై కొట్టటంతో నొప్పులు ఉన్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులు

ఈ విషయంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని బాధిత తల్లిదండ్రులు కోరారు.

## ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**షాబాద్, జూలై 1, ప్రభాతవార్త :** ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చందన్‌వెల్లి మాజీ ఉప సర్పంచ్ ప్రమీళవెంకటేశ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కృషి చేద్దామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటిలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి, నర్సింహ్మారావు, వేమారెడ్డి, జనార్దన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు రమేష్, రామస్వామి, నరహరి, ఇబ్రహీం సత్తయ్య, నర్సింలు, రాజమల్లు, మల్లేశం, కుమార్, నాయకులు వినెట్టు పంతులు, మల్లేష్, రాఘవేందర్,గోపాల్, వెంకటేశ్, యాదగిరి, ప్రవీణ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవిచంద్రన్, శ్రీనివాస్ యాదవ్, నరేష్, రంగయ్య, రాంచెందర్, దయాకర్‌రెడ్డి, మహేందర్, వెంకటేశ్, కిష్టయ్య, మల్లేష్, సత్తయ్య, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## డా.బిసి రాయ్ వర్ధంతి..వైద్యులకు టిడిపి సన్మానం



ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సన్మానిస్తున్న టిడిపి అధ్యక్షులు సంజీవగౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:** సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలను గుర్తించుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగడ్ అన్నారు. ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో వైద్యులకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, ప్రసిద్ద వైద్యులు డాక్టర్ బిదాన్‌చంద్ర రాయ్ వర్ధంతి సందర్బంగా జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.కోట్యానాయక్‌తో పాటు వైద్యులు రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, కిరణ్, విజయదుర్గ, శారద, జ్యోతిర్మయి, పీజీ శిక్షణ వైద్యులను శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కోట్యానాయక్ మాట్లాడుతూ వైద్య రంగానికి బీసీ రాయ్ చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించిందన్నారు. ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్య రంగంలో డాక్టర్ రాయ్ వారసత్వం, వృత్తి నైపుణ్యం, మానవతా విలువలను గౌరవించేందుకు 1991లో అధికారికంగా జూలై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించారని పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను రక్షించడానికి, రోగుల జీవన నాణ్యతను పెంచడానికి వైద్యుల అచంచలమైన నిబద్ధతను అభినందించడానికి వైద్యుల దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపి నాయకులు శిష్టా సూర్యనారాయణరావు, సామల జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యకు వీడ్కోలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై1, ప్రభాతవార్త :** ఇటీవలనే మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య (ఐఏఎస్) (స్థానిక సంస్థలు) ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్‌గా బదిలీ కావటంతో ఆయనకు వీడ్కోలు పలుకుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సన్మానించి అభినందించారు. సోమవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసిన అభిషేక్ ఆగస్త్య బదిలీ కావటంతో వీడ్కోలు ఆత్మీయ సన్మానసభ జరిగింది. అయితే 2022నవంబరు 9వ తేదీన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా అభిషేక్ ఆగస్త్య బాద్యతలు చేపట్టటం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయిన అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను అభినందించి సన్మానించారు. జిల్లాలోని అధికారులను సమన్వయం చేస్తూ సమర్ధవంతంగ విధులు నిర్వహించి గుర్తింపును పొందారని అన్నారు. అదే విధంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, లా ఆఫీసర్ చంద్రావతిలు కూడ ఆయనకు బోకేలు అందజేసి సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లాకు అందించిన సేవలు గొప్పవని పలువురు అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు, మండలాల అధికారులు పలువురు సన్మానాలు చేసి అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు.

## పేద రోగులకు సన్‌రైజ్ ట్రస్టు ఆర్థిక సాయం

**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:** పేద ప్రజలకు సాయం అందించేందుకు తాము ఎల్లప్పుడు సిద్దంగా ఉంటామని సన్‌రైజ్ ట్రస్టు అధ్యక్షులు సుందర్‌రావు తెలిపారు. సోమవారం ఇద్దరు బాధితులకు రూ.10,000ల చొప్పున ఆర్థికసాయం చెక్కులను అందజేశారు. హైదరాబాద్ బీరంగూడకు చెందిన జ్యోతి (39) ఎడమ పాదం డెట్రిడెంట్‌తో బాధపడుతున్నారు. మధుమేహం కారణంగా కాలికి పుండు ఏర్పడి చివరకు ఎడమ పాదం తొలగించాల్సి ఉంటుందని వైద్యులు నిర్ధారించారు. ఆమెకు గుండె సంబంధిత సమస్యకూడా ఉండగా కాలు కింది భాగాన్ని తొలగించి పురుద్ధరించాడానికి లక్ష రుపాయల కంటే ఎక్కువ ఖర్చు అవుతుందని తెలిపారు. ఆమె భర్త మాణిక్యాల రావు బీరంగూడలో ఒచిన్న దుకాణంలో గుమాస్తా బాయ్‌గా పనిచేస్తున్నాడు. పేద కుటుంబం కావడంతో సాయం కోసం వారు సన్‌రైజ్ ట్రస్టు సభ్యులు మొహర్‌ను ఆశ్రయించగా ట్రస్టు ద్వారా ఆదివారం రూ.10,000ల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. పోచారం మున్సిపల్ యంనంపేట్‌కు చెందిన బొక్క నర్సింహ్మారెడ్డికి ఇద్దరు కుమారులు తేజవర్దన్‌రెడ్డి, మణివర్దన్‌రెడ్డిలు ఉండగా 10 సంవత్సరాల వయస్సు నుంచి అంతుచిక్కని నరాల సమస్యతో పూర్తి వికలాంగులు అయ్యారు. దాదాపు 8 సంవత్సరాలుగా తండ్రి పిల్లలను చూసుకుంటూ ఇంట్లోనే ఉంటున్నారు. తల్లి స్థానికంగా ఇక దుకాణంలో గుమస్తాగా చేస్తున్నది. పేద కుటుంబం కావడంతో సాయం కోసం ట్రస్టు సభ్యులు అల్వ వీరారెడ్డిని ఆశ్రయించారు. ఈమేరకు సోమవారం ట్రస్టు ద్వారా రూ.10,000ల చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో సన్‌రైజ్ ట్రస్టు సభ్యులు ఎం.శ్రీకాంత్, డి.ఐలయ్య, ఎం.దేవేందర్, వి.లింగస్వామి, జి.బంగారుబాబు, ఎ.వీరారెడ్డి, బి.సోమయ్య, ఎం.శరబంధ, టి.కృష్ణ, బి.ప్రభాకర్‌రెడ్డి, జివిఎస్ఎస్ ఆనంద్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ భూక్యారంగా, ఎల్.భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఒబిసి మోర్చ అధ్యక్షుడు మహేందర్‌కు సన్మానం



మహేందర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:** బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులుగా నియమితులైన మహేందర్‌యాదవ్‌ను ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి సన్మానించారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిపి చాంబర్‌లో మహేందర్‌యాదవ్‌ను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. పార్టీ ఓబీసీ మోర్చను జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కమల్, ఘట్‌కేసర్ మున్సిపల్ యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్‌గౌడ్, నాయకులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రేపు సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం

### -రైతుబంధుపై రైతులకు అవగాహన

**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:** ఈనెల 3న రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఛైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు సొసైటీ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. మేడ్చల్ జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకంపై రైతులకు అవగాహన కల్పించి అభిప్రాయాలు సేకరించేందుకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా సహకార అధికారి, మండల వ్యవసాయాధికారులు హాజరవుతున్నారని రైతులు పాల్గొని సొసైటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఛైర్మన్ రాంరెడ్డి కోరారు.

## రైతుభరోసాను అర్హులైన వారికే అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యం -జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి

**షాబాద్, జూలై 1, ప్రభాతవార్త :** రైతు భరోసాను అర్హులైన వారికే అందించి వారిని ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతుభరోసా పథకంపై ప్రత్యేక మహాజనసభ నిర్వహించి, రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రైతుభరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకుగాను ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. దాంట్లో భాగంగానే ప్రతి మండల కేంద్రంలో రైతులతో సమావేశాలు నిర్వహించి, అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. జనసభలలో పాల్గొన్న 50మంది రైతుల అభిప్రాయాలు సేకరించగా 30మంది రైతులు 10ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ వ్యవసాయాధికారి రమాదేవి, అసిస్టెంట్ రిజిస్టార్ అధికారి సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ చల్లా శేఖర్‌రెడ్డి, వైస్ ఛైర్మెన్ మల్లేష్, మండల వ్యవసాయాధికారి వెంకటేశం, పీఏసీఎస్ సీఈవో శివకుమార్‌రెడ్డి, ఏఈవోలు గీతా, రాజేశ్వరీ, కిరణ్మయి, లిఖిత, సోని, పీఏసీఎస్ డైరెక్టర్లు నర్సింలు, దేవేందర్‌రెడ్డి, రాజు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



సీఎం సహాయనిధి ఎల్‌వోసీని అందజేస్తున్న భీంభరత్

**షాబాద్, జూలై 1, ప్రభాతవార్త :** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఏట్లఎర్రవల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల సాయిగణేష్‌రెడ్డి లబ్దిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌వోసిని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటిలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, నాయకులు వేణు, రాఘవేందర్ ఉన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ





ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణీలో హజరైన అధికారులు

**కొడంగల్,జూలై 1ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ఎంపీడీఓ,మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం జరిగే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ధరఖాస్తులను స్వీకరిస్తుందని,ప్రజావాణిలో అందించిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించి ప్రజలకు తగు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గతంలో తహాశీల్దార్,మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగేదని,మొదటిసారి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ ఉషశ్రీ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, వెటర్నరీ ఏడీ డాక్టర్ నోవా,ఏడీఏ శంకర్ రాథోడ్,ఎంపీఓ శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ బాలక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొక్కలు నాటిన ఎంపిపి, ఎంపిటిసిలు



అలియాబాద్‌లో మొక్కలు నాటిన శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిడిఓ మమతాబాయి, పాల్గొన్న ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శి తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, జూలై1, ప్రభాతవార్త**

అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల్లో హరితహారం (వనమహోత్సవం) సందర్బంగ శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిడిఓ మమతాబాయి, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని మొక్కలను నాటారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల్లో హరితహారం,వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్బంగ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, నీటి వనరుల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలందరిని భాగస్వాములను చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు కోడూరి అశోక్, ఆల ఇందిరరాజిరెడ్డి, గ్రామపంచాయతీల కార్యదర్శిలు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది కల్పన, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లపోచమ్మ దేవస్థానం వార్షికోత్సవం



**అత్తాపూర్ జూలై1,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ఉప్పర్‌పల్లి శ్రీ నల్లపోచమ్మ దేవస్థానం తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ ఆదివారం ఉదయం 7 గంటలకు విశేష అభిషేక అలకారం పూ,9 గంటల నుండి శ్రీ గణపతి పూజ ,పుణ్యాహవచనం,కలశ స్థాపన,మండప పూజ,అగ్ని ప్రతిష్ట, హోమం,పూర్ణాహుతి,కలిషోద్వాసన,సంప్రోక్షణ,మహా మంగళ హారతి కార్యక్రమాలను వైభవం జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రపాల్ రెడ్డికి తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## నేడు లయన్స్‌క్లబ్ నూతన ఇన్‌స్టాలేషన్

**కొడంగల్,జూలై 1ప్రభాతవార్త**

కొడంగల్ లయన్స్‌క్లబ్ 36వ ఇనిస్టాలేషన్ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు లయన్స్‌క్లబ్ నూతన అద్యక్ష,కార్యదర్శి మురారి వశిష్ట, కట్కం శివకుమార్‌గుప్త తెలిపారు 2024-25 సంవత్సరానికి గాను నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రమాణస్వీకారం మంగళవారం సాయంత్రం స్దానిక కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటి ఛైర్మెన్ లయన్ ఏ.నటరాజ్, ఎనిస్టాలేషన్ ఆఫీసర్ మృత్యుంజయ,అశోక్‌కుమార్‌యాదవ్,వై.బసప్ప,ముద్దప్ప దేశ్‌ముఖ్, దాసప్పయాదవ్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.



వైద్యులను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

**గజ్వేల్ టౌన్, జూలై 1 (ప్రభాతవార్త):** శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద సోమవారం డాక్టర్స్ డే, చాటర్ అకౌంట్స్ డే సందర్భంగా డాక్టర్లను, చాటర్ అకౌంట్స్ వారిని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య, డాక్టర్ లింగం, డాక్టర్ మల్లయ్య, సిద్దిబిక్షపతి, ఎర్రం శ్రీనివాస్, కొమురవెల్లి శంకరయ్య, ఉప్పల కృష్ణమూర్తి, గుడాల రాధాకృష్ణ, నాగేంద్రం, సిద్ది నవీన్, జిల్లా ప్రసాద్, కైలాస ప్రశాంత్, ఉమేష్, మర్యాల అనిత, తేరాల పద్మ, మహంకాళి చంద్రకళ, జగ్గయ్యగారి లత తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంప్**

డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడంతో పాటు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ మనకు తల్లిదండ్రులు జన్మనిస్తే పునర్జన్మను ప్రసాదించేది వైద్యులు అని, మానవ జన్మలో ఉన్న డాక్టర్లు దైవంతో సమానమని, వారిని గౌరవించాలని అన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన లయన్స్‌క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ కార్యవర్గ సభ్యులను అభినందించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

**వైస్ ఎంపిపి దేవి రవీందర్**



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దేవి రవీందర్

**కొండపాక, జూలై 1, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపిపి ఉపాధ్యక్షుడు, ఎంపిటీసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం ప్రాథమికోన్నత పాఠశాలల్లో గత కొన్ని సంవత్సరాలుగా పని చేసిన ఉపాధ్యాయురాలు కవిత బదిలీపై వెళ్లడంతో అమెను సోమవారం ఘనంగా అయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు చేసిన సేవలే మంచి పేరును తెచ్చిపెడతాయన్నారు. గత 14 సంవత్సరాలుగా మా పాఠశాలకు ఉపాధ్యాయురాలు కవిత చేసిన సేవలను మేము మరిచిపోమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ముక్తేంధర్‌రెడ్డి, గ్రామస్తులు సంతోష్, అరవింద్, డాక్టర్ నర్సింలు, బాలకృష్ణ, రాజు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన



భవన సమదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

**నర్సాపూర్ జూలై 1. ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయం ముందుగల ప్రదాన రోడ్డులో మండల పరిషత్ కాంప్లెక్స్ భవన సముదాయాల నిర్మాణాలకు సోమవారం శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్,ఎ ంపిడివో మధులత, కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆంజనేయులుగౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి ల చేతుల మీదుగా ఈ భవన సముదాయాల నిర్మాణాలకు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈమేరకు మండల పరిషత్ కాంప్లెక్స్ భవన సమదాయాల నిర్మాణానికి గాను నిధులు ఎంపిపి మరియు ఎస్‌ఎఫ్‌సి నుండి 8 లక్షల 28 వేల అంచనా వ్యయంతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఈమేరకు ఈ మండల పరిషత్ కాంప్లెక్స్ భవన సముదాయాల నిర్మాణంతో మండల పరిషత్ కు అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఈమేరకు ఈ భవన సముదాయాల నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలోఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్,ఎంపిడివో మధులత, కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆంజనేయులుగౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ,కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి ల తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్యం, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్త,రుస్తుంపేట ఎంపిటిసీ లక్ష్మి అశోక్, మాజీ ఎంపిపి లలితనర్సింగ్‌నాయక్, నాయకులు ఉదయ్‌కుమార్, అజ్మత్ రాదాకృష్టాగౌడ్, మహిళా మండల అద్యక్షుక్షురాలు సురభి వినోద, రవినాయక్, ఎంపివో వైధ్య శ్రీనివాస్, మండల పరిషత్ సూపరిండెంట్ మనోహర్, కార్యదర్శిశ్రీఇవాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

**మనిపల్లి, జూలై 1, ప్రభాతవార్త:** డాక్టర్స్ డేతో పాటు తన పుట్టినను పుష్కరించుకుని తెలంగాణ మంజీరా రాష్ట్ర సమాఖ్య అధ్యక్షుఉ కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ సోమవారం సదాశివపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, సత్యనారాయణ, అనిల్‌కుమార్ సంతోష్, వెంకట్రామిరెడ్డి, మదులత, ప్రవళిక, వంశీ నవీన్, అభిజిత్, స్నేహితులు గంట శివయ్య, శనిగిరి శంకర్, సంగమేశ్వర్, రవి తదితరులు ఉన్నారు.

## నర్సాపూర్‌లో ఘనంగా డాక్టర్స్ డే

**నర్సాపూర్, జూలై 1, ప్రభాతవార్త :** నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా గ్రేస్ ఇండియా అధ్వర్యంలో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని డాక్టర్లందరికి శాలూవాలతో సన్మానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి డాక్టర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రెస్ ఇండాయా పౌండేషన్ సభ్యులు లక్ష్మణ్ పాల్,ప్రేమ్‌కుమార్, సాగర్, కిరణ్, డాక్టర్లు వీణ, వంశీకృష్ణ, రాజేవ్‌కుమార్, వీర జాదవ, మీర్జా, శ్రీలేఖ, రామ్, అమరేందర్, మాదవి తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్‌లను సన్మానించిన గ్రేస్ ఇండియా సభ్యులు తదితరులు

# ప్రభుత్వ పథకాలు అందరికి అందించాలి : ఎమ్మెల్యే





పదవీ కాలం ముగిసిన ఎంపిటీసీలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, జూలై 1, ప్రభాతవార్త :** నర్సాపూర్ మండల పరిషత్‌లో మండల పరిషత్ సాదారణ సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. గ్రామాలోని ప్రజల సమస్యల పరిష్కారానికి మండల సమావేశాలు నిర్వమిస్తున్నట్లు ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిషత్ సమావేశ మందరంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్ అద్యక్షతనలో మండల సాదారణ సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఈ సమావేవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరయ్యారు ఈసందర్భంగా ఈ సమావేశంలో ముందుగా వివిద ప్రభుత్వశాఖల అధికారులు తమ శాఖ పరంగా గ్రామాల్లోని ప్రజలకుఅందిస్తున్న సేవలను ఒక్కొక్కరిగా వివరించారు. ఈ సమావేశంలో ఎంఈవో బుచ్యానాయక్ మాట్లాడుతున్న సమయంలో ఎంపిటీసి ఆంజనేయులుగౌడ్ కలుగ జేసుకొని ప్రైవేటు పాఠశాలలో విచ్చల వడిగా పుస్తకాలు, డ్రెస్సుల పేరిట అధికంగా డబ్బులు వసూలు చేస్తునప్పటికి విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఈవిదంగా అ్ధికంగా డబ్బులు వసూలుచేసినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని ఎంఈవో బుచ్యానాయక్ తెలిపారుఅనంతరం మండల తహాశీల్దార్ కమలాద్రి మాట్లాడుతున్న క్రమంలో ఎంపిటీసీలు ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌గుప్తలు కలుగ జేసుకొని నర్సాపూర్‌లో మండల పరిషత్ చెందిన భూములను అక్రమణలకు గురికాకుండా సర్వేను నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా విధ్యుత్ శాఖ ఏఈ రాజ్‌కుమార్ మాట్లాడుతున్న సమయంలో సభ్యులు మాట్లాడుతూ విధ్యుత్ శాఖ కు సంబందించిన మెటిరియల్ ను సిద్దిపేట నుండి కాకుండా సంగారెడ్డి కి మార్చాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశానికి హాజరుకాని ప్రభుత్వ అధికారుల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాలని ఎంపిడివో మధులత కు సూచించారు. ఈ సమావేశంలో ప్రధాన మైన బిటి రోడ్డు డిబెట్, గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు, హరిత హారానికి సంబందించి గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణాలో ని హైద్రాబాద్‌లో పెద్ద ఎత్తున చెట్లను నాటి హరిత హారాన్ని అనుకున్న విదంగా అమలు చేయడంతో ప్రపంచంలోనే గ్రీన్ నెట్స్ సిటిగా హైద్రాబాద్ కుఅవార్డు లబించిందన్నారు. ఈ మేరకు ఇప్పటి ప్రభుత్వం హరితహారం పథకాన్ని వన మహోత్సవం పేరును మార్చారని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేవిదంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు.ఐదు సంవత్సరాల పదవీ కాలంలో ఎంపిటీసీలు ప్రజలకుఅందించిన సేవలు మరువలేనివని అన్నారు. పదవీ పోయినంత మాత్రాన ప్రజలకు సేవలందించడం ఎంపిటీసీలు మరువరాదని అన్నారు.అనంతరం ఎంపిటీసీ సభ్యులను ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా శాలూవాలతో, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, జడ్‌పిటిసీ బాబ్యనాయక్,నర్సాపూర్‌మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రకాజుయాదవ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, మండల తహాశీల్దార్ కమలాద్రి, ఎంపిడివో మధులత, ఎంపివో వైద్యం శ్రీనివాస్, వివిద ప్రభుత్వ శాఖల అధికారులు ఎంపిటీసిలు పాల్గొన్నారు.

### వివాహేతర సంబంధం కారణంతో....

## కారుతో ఢీకొట్టి మహిళ హత్య

### ఉప్పల్ భగాయత్‌లో ఘటన

**ఉప్పల్, జూలై 1 ప్రభాతవార్త :** వివాహేతర సంబంధం కారణంగా ఒక మహిళను కారుతో ఢీకొట్టి దారుణంగా హత్య చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ శ్రీనగర్‌కాలనీలో నివసించే పెన్నెం చంద్రమౌళి 47ఎన్ఎస్ఎస్ రియల్‌ఎస్టేట్ సంస్థలో ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. అదేప్రాంతంలోని శ్రీనివాస పురం కాలనీలో నివసించే కొమ్మువారి మంజుల 40తో పరిచయం ఏర్పడింది. అప్పటికే మంజుల భర్త నరసింహా మృతి చెందడంతో మంజుల, చంద్రమౌళి ఇద్దరు కలిసి రియల్ ఎస్టేట్ పేరుతో కారులో తిరిగే వారని పోలీసులు తెలిపారు. కాగా మంజులకు గత మూడు సంవత్సరాల నుంచి చంద్రమౌళితో వివాహేతర సంబంధం ఉందని, ఇద్దరు కలిసి వ్యాపార లావాదేవిలు కూడా ఉన్నాయని తెలిపారు. కాగా ఇద్దరి మధ్య అర్థికపరమైన విషయాల్లో తేడాలు ఉండడంతో పాటు, మరో వ్యక్తితో ఆమె చనువుగా ఉండడంతో చంద్రమౌళి ఎలాగైనా మంజులను హత్య చేయాలని పథకం పన్నాడు. ఆదివారం రాత్రి ఇద్దరు కలిసి మద్యం తాగి కారులో ఉప్పల్ భగాయత్ వద్దకు వచ్చారు. నిర్మానుష ప్రాంతంలోకి వెళ్లిన తర్వాత ఆమెను కారు నుంచి కిందకు దింపి కారుతో ఢీ కొట్టినట్లు తెలిపారు. కారు మహిళపై నుంచి పలుమార్లు వెళ్లడంతో శరీరం ఛిద్రం అయినట్లు పోలీసులు తెలిపారు. హత్య చేసిన అనంతరం నిందితుడు స్వయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. మహిళకు 19 ఏళ్ల కుమార్తెతోపాటు, పదేళ్ల ఒక కుమారుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### పోస్టల్ శాఖలో గిరిజన ఉద్యోగుల

### సమస్యల పరిష్కారానికి చర్యలు : జాటోతు హుస్సేన్ నాయక్

**చిక్కడపల్లి, జూలై 1 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పోస్టల్ శాఖలో గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం చిక్కడపల్లిలోని పోస్టల్ కన్వెన్షన్ సెంటర్‌లో పోస్టల్ గిరిజన సంక్షేమ సంఘం తెలంగాణ సర్కిల్‌నిర్వహణలో జటోతు హుస్సేన్‌నాయక్ అభినందన సత్కార కార్యక్రమం అసోసియేషన్ వ్యవస్థాపకుడు గుగులోతు రవినాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జాటోతు హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గిరిజనుల సమస్యలు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించే విధంగా కృషి జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశలో ప్రయత్నాలు కూడా ముమ్మరం చేస్తామన్నారు. రవినాయక్ మాట్లాడుతూ పోస్టల్ శాఖలో 2021లో తెలంగాణలో ఎస్టీ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం పదోన్నతులు, బదిలీలు, జీడిఎస్ ఉద్యోగుల సమస్యలు వంటి పలు అంశాలపై ప్రస్తావించారు. డిపార్ట్‌మెంట్‌లో బోగస్ ఎస్టీ సర్టిఫికేట్‌పై ఉద్యోగాలు చేస్తున్న వారిపై చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఉందని, ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా జాతీయ స్థాయిలో ఆలిండియా ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘాన్ని విభజించి ఎస్టీలకు ప్రత్యేకంగా సంఘాన్ని ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని హుస్సేన్‌నాయక్‌ను కోరారు. ఈ సందర్భంగా బంజారా భాషలో భగవత్‌గీత రాసి పద్మశ్రీ అవార్డు అందుకున్న కేతావ్ సోమ్లానాయక్, కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కారగ్రహీత రమేశ్ కార్తీక్ నాయక్‌లను సత్కరించారు. భుక్యా కృష్ణ, హనుమంతు, లావుడ్య సైదా, భూక్యా వెంకన్న, భూక్యా దాసు, పి.నాగరాజు, రాజు జైసింగ్, మాలోతు సంతోష్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**రవీంద్రభారతి, జూలై 1 ప్రభాతవార్త :** మానవులకు ఆరోగ్యప్రధాత సూర్యభగవానుడైతే ప్రాణ ప్రధాత వైద్యుడని, పుట్టుక నుండి గిట్టేవరకు అందరికీ అవసరమైన ఒకేఒక వ్యక్తి డాక్టర్ అన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్ ఇటువంటి వైద్యులను గౌరవించి సకల సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వాల బాధ్యతను గుర్తుచేసేదే వైద్యుల దినోత్సవమని స్పష్టం చేశారు. అన్ని వృత్తులకంటే వైద్యవృత్తి చాలా కష్టమైన క్లిష్టమైన వృత్తి అని, తమ, కుటుంబ జీవితాలను ఫణంగా పెట్టి సమాజంలోని మనుషుల ప్రాణాలను అహర్నిశలు కాపాడుతుంటారని, వారి చలువతోనే మనమంతా సుఖసంతోషాలతో మనుగడ సాగించుతున్నామని వైద్యుల సేవలను కొనియాడారు. నవకళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జున్ రావు, కార్యదర్శులు రాఘవ, సాయినాథ్, సాయికుమార్ తమవంతు బాధ్యతగా నిష్ణాతులైన సమాజసేవకులైన 36మంది వైద్యులను ఎంపికచేసి వైద్య శిరోమణి అవార్డులతో సత్కరించడం ఎంతో అభినందనీయమని వారిని ప్రశంసించారు. నవకళావేదిక ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ జి.శ్యాంప్రసాద్ విశిష్ట అతిథులు డి.కె.రెడ్డి, డా. కె.శంకర్‌రావు, ఈశ్వర్‌వర్మ, డి.ఎల్.పాండు, శ్రీధర్‌కుమార్, కె.ఈశ్వర్‌చారి, ఎ.మల్లికార్జున్‌రావు తదితరులతో కలిసి 36మంది వైద్యులను ఘనంగా సత్కరించి వైద్యశిరోమణి అవార్డులను ప్రదానంచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మూసాపేట, జూలై 1, ప్రభాతవార్త :** రాంగ్‌రూట్లో ద్విచక్ర వాహనం నడుపుతూ ఆర్టీసీ బస్‌ను ఢీ కొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీలతరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తునికి చెందిన చిన్నారావు (40) కుటుంబంతో కలిసి నిజాంపేటలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం పనినిమిత్తం హైదర్‌నగర్‌కి ద్విచక్రవాహనంపై వచ్చి రాంగ్ రూట్‌లో రోడ్ దాటేందుకు యత్నించాడు. ఈ క్రమంలోనే వేగంగా వస్తున్న ఉప్పల్ డిపోకు చెందిన ఏపీ25 జెడ్3620 నెంబర్ గల ఆర్టీసీ బస్‌ను ఎదురుగా వెళ్లి ఢీ కొట్టాడు. దీంతో తీవ్రగాయాలు పాలైన చిన్నారావును స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భారత నూతన న్యాయ చట్టాల పుస్తకాల పరిచయం

**నర్సాపూర్, జూలై 1, ప్రభాతవార్త :** పట్టణంలోని కోర్టు ఆవరణలో సోమవారం జూనియర్ సివిల్ జడ్జి, న్యాయమూర్తి కె.అనిత ఆధ్వర్యంలో భారత నూతన న్యాయ, చట్టాల పుస్తకాలను పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కె.అనిత మాట్లాడుతూ పార్లమెంట్ నూతన న్యాయ చట్టాలను అమలు చేసినందున నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదుల సమక్షంలో నూతన భారత న్యాయచట్టాల పుస్తకాలను పరిచయం చేయడం జరిగిందన్నారు. దండన కాదు న్యాయం ముఖ్యం అనే ఉద్దేశంతో దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అమలులోకి వచ్చిందన్నారు. ఈ మేరకు భారత పార్లమెంట్ అమలులోకి తీసుకువచ్చినటువంటి భారత నూతన న్యాయచట్టాలు మార్పులు, చేర్పులు చేయబడినవని తెలిపారు. ఈమేరకు పాతచట్టంలో పపిసి ని కొత్తచట్టంలో బిఎన్ఎస్ అని రూపు దిద్దుకుందన్నారు. అలాగే పాత చట్టం ఐఈఏను బిఎస్ఏగా మార్చిందన్నారు. పాత చట్టం సిఆర్‌పిసి నిబిఎన్ఎస్ఎస్‌లుగా నూతన చట్టాన్ని అమలుల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు. భారత పార్లమెంట్ ప్రతిష్టాత్మకంగా ఆమోదించి అమలు చేయడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా బారత ప్రభుత్వం స్వదేశీ చట్టాలను తేవాలనే సంకల్పంతో స్వదేశీ చట్టాలను అమలులలోకి తీసుకువచ్చారని అన్నారు. చట్టంలో దండన కంటే న్యాయం ముఖ్యమనిపేర్కొంటు గతంలో పోలీసు హక్కులకు మాత్రమే రక్షణ ఉండేవని ఈ భారత నూతన న్యాయ చట్టాల ద్వార ఇప్పుడు బాధితుల, ఫిర్యాదారుల హక్కులకు రక్షణ ఏర్పడిందన్నారు. ఈ మేరకు నర్సాపూర్‌లో బారత నూతన న్యాయ చట్టాల పుస్తకాలను పరిచయ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలోఏపిపి రాఘవేంద్ర, ఏజిపి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, బార్‌అసోసియేషన్ జనరల్ సెక్రటరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ బార్ ప్రసిడెంట్ అంజిరెడ్డి,సీనియర్ న్యాయవాదులు జి.శ్రీనివాస్ గౌడ్, ఏ.శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, కె. ప్రకాష్, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి,న్యాయవాదులు రాజునాయక్, మధుశ్రీ,నాగరాజు, జె. రవి, సాయిరాం, భాస్కర్, కోర్టు సూపరిండెంట్ పద్మావతి , కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది,కోర్టు కానిస్టేబుల్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

**నర్సాపూర్, జూలై 1, ప్రభాతవార్త :** కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడ పదేళ్ళుగా సాగించిన విదంగానే కార్మిక ప్రజా వ్యతిరేకవిదానాలను అవలంబిస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. సోమవారం మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపిలుగా ఎన్నికల గెలిచి ప్రమాణ స్వీకారం చేయక ముందే మతోన్మాధం చెలరేగిందన్నారు. కార్పోరేట్ శక్తుల లాబాల గురించి రంగంలోకి దిగారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను. లీజుకు ఇవ్వడం,అమ్మివేయడం తో ప్రైవేటికరణకు యోచిస్తుందన్నారు. కార్మికులను బలిపశువులను చేస్తు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామనడం ఎంత వరకు సమంజసన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చి ఆరునెలలపైనేఅవుతున్నా కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ కేంద్ర ప్రభుత్వ విదానాలకు అనుగుణంగా 73 షెడ్యూల్ ఎంప్లాయ్‌మెంట్‌లో పని చేస్తున్న కార్మికులకు కొత్త జివోలను విడుదల చేసిందని ఈ జీవోలలో కనీసం ఒక పైసా కూడ వేతనం పెంచలేదని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలనుప్రతిఘటించాలంటే , రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పర్చాలంటే ఈ రెండు ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా జరిగే కార్మికుల కోర్కెల దినం జులై 10 న జరిగే ధర్నాలో జిల్లా కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్మికులు పప్పు, రాము, అశోక్, శంకరయ్య, సంగీత,అనిత,నర్సింలు,దేవయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.

## ఒయు నూతన జాయింట్ రిజిస్ట్రార్‌కు ఘనసన్మానం

**తార్నాక, జూలై 1 ప్రభాతవార్త:** ఓ.యూలో సుదీర్ఘంగా డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పనిచేసి జాయింట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొందిన ఎం.శ్రీనివాస్‌ను ఓ.యూ ఎన్జీవోస్ మాజీ ప్రధాన కార్యదర్శి ఖదీర్ ఖాన్ ఆద్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖదీర్ ఖాన్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన శ్రీనివాస్ ఉద్యోగుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని, బ్లాక్ గ్రాంట్స్, ఇసి,ఎఫ్‌సిలల్లో కీలక పాత్ర పోషించి యూనివర్సిటీకి ఒక బ్యాక్ బోన్‌గా పని చేసి ఫైనాన్స్ సపోర్టర్‌గా కీలకపాత్ర పోషిస్తున్నూ ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖదీర్ ఖాన్, బి.వెంకటేష్, యాదగిరి, సుధీకర్ కుమార్, నరసింహ్మా, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోల్-3 : మంచిరేవులలో తన తల్లిపేరుతో మామిడి మొక్కను నాటుతున్న మాజీ ఎమ్మెల్సీ, జాతీయ బిజెపి నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి.

## మంచిరేవులలో మొక్క నాటిన పొంగులేటి సుధాకర్‌రెడ్డి

**నార్సింగి, జూలై 1 ప్రభాతవార్త:** గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలో బిజెపి జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి తల్లి పేరున ఓ మామిడి మొక్కను నాటారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మామిడి మొక్కను నాటినట్లు సుధాకర్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణీకరణ కారణంగా ఏటేటా ప్రాణవాయువును ఇచ్చే అడవులు, వృక్షాలను నరికివేస్తూ, కాలుష్యాన్ని పెంచే కోట్లాది వాహనాలను రోడ్లపై తిప్పుతుడడం వలన వాతావరణం వేడెక్కిందన్నారు. మన దేశంలో 140.కోట్ల మంది జనాభా ఉన్నారని, తమ తల్లి, బిడ్డల పేర్లపై ఒక్కొక్కరూ రెండు మొక్కలు నాటి, మూడేళ్ల పాటు అవి పెరిగేలా సంరక్షణ చేస్తే 300.కోట్ల చెట్లు పెరుగుతాయన్నారు. నామమాత్రంగా మొక్కలు నాటి వదిలేయకుండా అవి పెరిగి పెద్దయ్యేలా నిత్యం నీరు, ఎరువు వేస్తుండాలన్నారు. అడవుల శాతం తగ్గడం వల్లనే ఇప్పుడు వేసవిలో 50.డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, పరిస్థితి ఇలాగే ఉంటే మరో పదేళ్లలో 56.డిగ్రీలకు చేరుకునే ప్రమాదముందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారన్నారు. ఇంతలోనే మనమంతా మేల్కొని చెట్లను పెంచుకుంటే వాతావరణంలో కాలుష్యం తగ్గిపోతుందని, వాతావరణం చల్లబడుతుందని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని పొంగులేటి సుధాకర్‌రెడ్డి సూచించారు. ప్రతీ ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. వసుదైక కుటుంబం తత్వాన్ని అనుసరిస్తున్నందుకు భారతదేశంను యావత్ ప్రపంచం అభినందిస్తుంటే... మన ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ సంకుచిత రాజకీయాల కోసం మతపరమైన హింసను సృష్టించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.

## బిజెపి పటిష్టతకు కృషి చేస్తా : మంకిడి స్వామి

**రాయపోల్, జూలై 1 ప్రభాతవార్త :** బిజెపి పటిష్టతకు కృషి చేస్తానని ఎస్సీ మోర్చా మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ మంకిడి స్వామి అన్నారు. ఇటీవల ఎస్సీ మోర్చా మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించినందుకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావును కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎస్సీ మోర్చాలను ఏకతాటిపై తీసుకువస్తానని తెలిపారు.

## అంతర్జాతీయ వర్క్ షాప్ సదస్సుకు గీతం అధ్యాపకులు

**పటాన్‌చెరు, జూలై 1,ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వర్క్ షాప్ సదస్సులో పాల్గొని, ఉపన్యసించడానికి గీతం, హైదరబాద్‌లోని ఆంగ్లం,ఇతర భాషల విభాగం అధిపతి డాక్టర్ సయంతన్ మండల్, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జోంధాలే రాహుల్ హిరామన్లు విదేశాలకు బయలుదేరి వెళ్లారు. ఫ్రాన్స్‌లోని నాటింగ్హామ్ ట్రెంట్ యూనివర్సిటీ పోస్టులోనియల్ అండ్ గ్లోబల్ స్టడీస్ రీసర్చ్ గ్రూప్, యూనివర్సిటీలోని పరిశోధనా కేంద్రం ఎమ్మె ఆధ్వర్యంలో జూన్ 27,28న నిర్వహించిన బంగ్లా, మరాఠీ దళిత పక్ష పత్రిక యొక్క మెనీ లెనై అండ్ ఆఫ్టర్లెక్స్ అనే వరాస్లో ప్రసంగించడానికి డాక్టర్ సయంతన్ సుండల్ డాక్టర్ జోంధాలే రాహుల్ హిరామన్‌లు ఆహ్వానం అందుకున్నారు. వారిద్దరూ 2022 నుంచి బంగ్లా,మరాఠీ, దళిత పీరియాడికల్స్ కొనసాగిస్తున్న పరిశోధనను యూకే- ఆధారిత పీహెచ్ స్కాలర్లకు పరిచయం చేయడం, పీరియాడికల్ సంస్కృతిపై పరిశోధన కొనసాగించేందుకు శిక్షణ ఇచ్చి విద్యార్థులకు ఒక పద్ధతిని అవర్చడం ఈ వర్క్ షాప్ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం తరువాత, యునైటెడ్ కింగ్‌డమ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్లో జులై 1 నుంచి 5వ తేది వరకు నిర్వహిస్తున్న గ్లోబల్ బుక్ కల్చర్స్ మెటిరియల్‌టీస్, కొలాబరేషన్, యాక్సెస్ అనే పేరుతో సోస్త్రీ ఫర్ ది హిస్టరీ ఆఫ్ ఆథర్షిప్, రీడింగ్ అండ్ పబ్లిషింగ్ 2024 సదస్సులో డాక్టర్ సయంతన్, డాక్టర రాహుల్ ఉపన్యసిస్తున్నారు. వర్తమానంల గతంలో విశ్వవ్యాప్తంగా పుస్తకాలు, గ్రంథాలు ఎలా తయారు చేశారు. వాటిని పంపిణి చేశారు. ఔత్సాహికులు వాటిని ఎలా చదివారు అనే దానిపై ఈ సమావేశం దృష్టి సారిస్తుందని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, హైదరబాద్ అధ్యాపకులు డాక్టర్ సయంతన్, డాక్టర్ రాహుల్ ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కార్యక్రమాలలో ప్రాతినిద్యం వహించడం గర్వకారణంగా విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

## క్రైమ్‌లపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

**చిన్నశంకరంపేట, జూలై 1,ప్రభాతవార్త:** అంతర్జాల మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళశాల విద్యార్థులకు అంతర్జాల మోసాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కలిసి,మెలసి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు చెప్పకూడదన్నారు. హెడ్ కానిస్టేబుల్ నర్సింలు, ప్రిన్సిల్ నాగేందర్, వేణుమాదవ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసాపై అవగాహన

**చిన్నశంకరంపేట, జూలై 1,ప్రభాతవార్త:** రైతు భరోసాపై సోమవారం మదూర్‌లోని రైతు వేదిక భవనంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కరుణ రైతులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. రైతు భరోసా పథకాన్ని ఎన్ని ఎకరాలు ఉన్నవారికి ఇవ్వాలి, కౌలు రైతులకు ఇవ్వాలా వద్దా అనే అంశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. శాలిపేట, చెన్నాయిపల్లి, వెంకట్‌రావుపల్లి, గజగట్లపల్లి, మదూర్ రైతులు పాల్గొని వారి అభిప్రాయాలను అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మదూర్ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ బీమరి యాదగిరి, మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీన్, ఏఈవో శ్రీనివాస్, సీఈవో క్రిష్ణ, పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**రామాయంపేట, జూలై 1, ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో అన్ని రంగాలలో ఆర్తులకు విస్తృత సేవలు అందిస్తున్నాయని సొసైటీ రాష్ట్ర చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్‌మిశ్రా తెలిపారు. సోమవారం హైదరాబాదులోని హరిత రెసిడెంట్ ది ప్లాజాలో జరిగిన సమావేశంలో దశాబ్ద కాలంలో ప్రధాన కార్యదర్శి పనిచేసిన కె.మదన్‌మోహన్‌రావు, పరిపాలన అధికారిగా పనిచేసిన కోటిరెడ్డి గార్ల పదవీ కార్యక్రమానికి రామాయంపేట నుండి రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులువెళ్లి పాల్గొన్నారు. సమావేశంలో ఇద్దరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అజయ్‌మిశ్రా మాట్లాడుతూ ప్రతి జిల్లాలో కూడా రక్తనిధి కేంద్రాలను వృద్దులకు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడానికి మారుమూల ప్రాంతాలలో నివసించే వృద్దులకు వారి వద్దకే ఆరోగ్యాన్ని అందించడానికి శిబిరాల నిర్వహిస్తున్నామని, తలసీమియా ప్రమాదవశాత్తు రోడ్డుపైన దెబ్బ తిన్న వ్యక్తులకు రక్త నిధి కేంద్రాల ద్వారా రక్తం అందిస్తున్నామని తెలిపారు. కరోనా సమయంలో కూడా తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం అభినందించిందని అన్నారు. దశాబ్ద కాలంగా జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో గల జిల్లా చైర్మెన్‌లు, జిల్లాల నుండి వచ్చిన రాష్ట్ర మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ శాఖ చైర్మెన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు సింగం శ్రీనివాసరావు, కోశాధికారి డి.జి. శ్రీనివాసశర్మ, జిల్లా బాధ్యులు దేమె యాదగిరి, వంగరి కైలాసం, మద్దెల సత్యనారాయణ పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**హత్నూర, జూలై 1, ప్రభాతవార్త:** హత్నూరలో సోమవారం జరిగిన వనమహోత్స కార్యక్రమంలో మొక్కలునాటే కార్యాక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గం శాసనసభ్యురాలు వాకిటి సునితాలక్ష్మారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. కార్యాక్రమంలో ఎంపిపి నర్సింలు, బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు నర్సింహ్మారెడ్డి, రాంచెంద్రారెడ్డి, శికంకర్, అజ్మత్‌అలీ, ఎం.విరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్‌ఆర్ మెడికల్ కాలేజీ క్యాంటిన్ తనిఖీ

**సంగారెడ్డి మున్సిపాలిటి జూలై 1, ప్రభాతవార్త:** సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామపరిధిలోని ఎంఎన్‌ఆర్ కళాశాల వసతి గృహంలోని విద్యార్థిని, విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడంలేదని,వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ధర్మేంద్రపాల్‌కు ఫిర్యాదు చేశారు. విద్యార్థులతో డబ్బులు కట్టించుకుంటూ, నాణ్యమైన భోజనం పెట్టడంలేదని పెర్కొన్నారు. కుళ్ళిపోయిన కూరగాయలతో వంటలు వండుతున్నారని పిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఇక్కడి వసతిగృహం విధ్యార్థులు ఆనారోగ్యానికి గురయ్యారని పెర్కొన్నారు. పిర్యాదు చేసిన వారిలో ప్రజాసంఘాల నాయకులు కార్థిక్, రవి, అనిల్, కుమార్, మహేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 1, ప్రభాతవార్త :** పేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పుస్తెలు, మట్టెలు అందజేశారు. సోమవారం వారు బీఆర్‌ఎస్ మెదక్ నియోజక ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి పుస్తెమట్టెలు పంపగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులోని బొర్ర నాగమణి, పరశురాం ల కూతురు వివాహానికి పుస్తెమట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, నాయకులు చింతల యాదగిరి, సరాఫ్ శ్యామ్, మల్యాల కిషన్, చింతల రాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**రామాయంపేట, జూలై 1, ప్రభాతవార్త :** వివేకానంద యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సీఐ వెంకటరాజాగౌడ్ చేతుల మీదుగా నోట్‌బుక్స్ అందజేశారు. గర్ల్స్‌హై స్కూల్ ఆవరణలోని సుమారు 200 మంది విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్‌క్లబ్ అధ్యక్షులు దోమకొండ చిన్న శ్రీనివాస్, సభ్యులు వెన్నెల కిరణ్, దోమకొండ పెద్ద శ్రీనివాస్, గణేష్, పొల్కం నాగార్జున, ఉమామహేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## బోరు మోటారును మరమ్మతులు చేయించిన వైస్ ఛైర్మన్

**నారాయణఖేడ్, జూలై 1 ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ మునిపల్ పట్టణంలో సోమవారం ఆయా కాలనీల్లో చెడిపోయిన బోరు మోటార్లను నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్‌సేట్ దగ్గర ఉండి బోరు మోటారు మరమ్మతు పనులు చేయించారు. నారాయణఖేడ్ పట్టణంలో ఆయా కాలనీలో చెడిపోయిన పైపులను బోరు మోటారులను మరమ్మతులు చేయించి ప్రజలకు మంచి నీటి ఇబ్బందులు లేకుండా చేశారు. ఎండ కాలంలో ఎక్కడైనా బోరు మోటార్లు చేడిపోవడంతో వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే స్పందించి మంచి నీటి సౌకర్యం కల్పించారు.



సిపి అనురాధను కలిసి పూలమొక్కను అందిస్తున్న ఎస్ఐ రాజుగౌడ్

## నూతన ఎస్ఐలుగా బాధ్యతల స్వీకరణ

**కొమురవెల్లి/దుబ్బాక, జూలై 1, ప్రభాతవార్త :** కొమురవెల్లి ఎస్ఐగా సోమవారం ఎల్.రాజుగౌడ్ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సిద్దిపేట సీపీ కార్యాలయంలో సీపీ డా॥అనురాధను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అలాగే అక్బర్‌పేట-భూంపల్లి ఎస్ఐగా హరీష్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీపీ డా॥అనురాధను సీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా సీపీ అనురాధ మాట్లాడుతూ శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

## కొండపోచమ్మకు పోటెత్తిన భక్తజనం



కొడపోచమ్మ అమ్మవారి దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

**జగదేవ్‌పూర్, జులై 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపాన వెలసిన శ్రీకొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు సోమవారం బారులుతీరారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చడానికి భక్తులు కొండపోచమ్మకు జై, కొమురవెల్లి మల్లన్నకు జై అంటూ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లుచేస్తున్నట్లు ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు. అలాగే మంగళవారం కొండపోచమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు.

## సింగన్నగూడలో వైద్యులకు సన్మానం



సింగన్నగూడలో వైద్యులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**ములుగు, జులై 1 (ప్రభాతవార్త):** ములుగు మండలం సింగన్నగూడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్స్ డే వేడుకలను లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్నేహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ డి.పద్మావతి, డాక్టర్ జి.అలేఖ్య, డాక్టర్ ఎన్.మైథిలి, డాక్టర్ బి.శ్రీనివాస్‌లను లయన్స్ క్లబ్ సభ్యులు సాయిరాం, మహేందర్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మర్కుక్‌లో ఘనంగా డాక్టర్స్ డే



వైద్యురాలిని సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు

**మర్కుక్, జులై 1 (ప్రభాతవార్త):** జాతీయ వైద్యుల దినోత్సవం డాక్టర్ బిసి.రాయ్ జన్మదినం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మైత్రి అల్వాల్, మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం.దీప, ల్యాబ్ టెక్నీషియన్ జే.నర్సింలు, వైద్యసిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వైద్యురాలు దీప మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించానని, తల్లిదండ్రులు రైతులేనని, పేద కుటుంబం నుంచి వచ్చానని తెలిపారు. డబ్బులు ఉన్నవారే వైద్యులవుతారని అనేది ఒక అపోహ మాత్రమేనని చెప్పారు. అనంతరం లయన్స్‌క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్ల వృత్తి కత్తిమీద సాములాంటిదని, భగవంతున్ని నమ్మినవిధంగానే వైద్యులను నమ్ముకొని ఎంతోమంది ఆసుపత్రికి వస్తారని, వారి ఆరోగ్యాన్ని నయం చేసేందుకు డాక్టర్లు ఎంతో కృషి చేస్తారని, ఆ వృత్తిలో కొనసాగుతున్న వైద్యులు అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎం.రమణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు నరహరిప్రసాద్, నాగేశ్వర్‌రావు, పద్మారెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రావు, గణేష్, సిద్దయ్య, మాధవి, ఫౌజియా తదితరులు పాల్గొన్నారు.

**గుమ్మడిదలలో...**

**గుమ్మడిదల, జూలై 1 ప్రభాతవార్త:** గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మధుకర్, డాక్టర్ విజేతలను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే.. పునర్జన్మ అందించేది వైద్యులు అని కొనియాడారు. వైద్య వృత్తి ఉన్నతమైన వృత్తి అని, సమాజంలో వైద్యులకు దేవునితో సమాన హోదా ఇస్తారన్నారు. వైద్యులను సమాజంలో సూపర్ హీరోలు అని కూడా పిలుస్తారన్నారు. కరోనా మహమ్మారి లాంటి ఆరోగ్య సంక్షోభ సమయంలో వైద్యులు సమాజానికి రక్షణ కవచంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో శ్రీనివాస్, వినోద్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం

# సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు నిర్మిస్తాం

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

**కొమురవెల్లి, జూలై 1, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి మతోన్మాద విధానాలను ప్రజలు తిరస్కరించారని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. కొమురవెల్లిలో సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 400 సీట్లు సాధించి ప్రతిపక్షం లేకుండా ఇష్టారాజ్యంగా మతోన్మాద విధానాలను అమలు చేయడానికి సిద్ధమైన నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బిజెపిని తిరస్కరించి తగిన గుణపాఠం చెప్పారని, అయినప్పటికి ప్రజలపై దాడుల చేయడానికి అనేక చట్టాలు చేస్తుందని మండిపడ్డారు. దేశంలో ఇండియా కూటమి బలంగా ఉందని కేంద్రం మెడలొంచి మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున్న ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు



మాట్లాడుతున్న నాగయ్య

గడిచిపోతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో బిజెపి మతోన్మాద ప్రమాదం పెరుగుతుందన్నారు. గూడులేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడతూ సింగరేణిని వేలం వేస్తే ప్రజలపై భారం తప్పదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన పోరాటాలు నిర్మిస్తామన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు మల్లారెడ్డి, శశిధర్, గోపాలస్వామి, సత్తిరెడ్డి, ఎల్లయ్య, భాస్కర్, యాదగిరి, రవికుమార్, బాలనర్సయ్య, కృష్ణారెడ్డి, శారద, అరుణ్‌కుమార్, శిరీష, ప్రశాంత్, నవీన, ఇస్తారి, మల్లేష్, బాలకిషన్ పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, జూలై 1 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయంగా నిలిచిపోతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చీలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఆసూరి రామచంద్ర చారి ఉద్యోగ విరమణ అభినందన సభలో ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డితోకలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేర ప్రఖ్యాతులను తీసుకొస్తాయన్నారు. ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం 22 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులను కల్పించిందన్నారు. అదేవిధంగా 6వేల మంది ఎస్జీటీ ఉపాధ్యాయులకు త్వరలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి లభిస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన రామచంద్రాచారి దంపతులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి తోపాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, పీఆర్టీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మణ్, మెదక్ జిల్లా పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణతోపాటు ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు బి.శ్రీనివాస్, మారుతి, విజయ్‌కుమార్,



పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సంగమేశ్వర్, మండల నోడల్ ఆఫీసర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు...**

కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలతకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం సొంత పార్టీ కార్యాకర్తలకే సంక్షేమ పథకాలను అందించిందని విమర్శించారు. పట్టణంలో 500 మంది పేదలకు గృహాలు మంజూరు చేసే విధంగా ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వారిపై విచారణ చేపట్టి అవసరమైతే ప్రభుత్వస్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీబాయి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, నాయకులు దానంపల్ల నారా గౌడ్, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, రాజేందర్‌గౌడ్, సత్యనారాయణ, పెరుమాళ్‌గౌడ్ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘణంగ డాక్టర్స్ డే

**జోగిపేట, జూలై 1, ప్రభాతవార్త:** డాక్టర్స్‌డేను పురస్కరించుకొని జోగిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జోగిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లను ఘనంగా సన్మానించారు. డాక్టర్లు అందించే సేవలు ఎనలేనివని, డాక్టర్లను దైవంగా భావిస్తారని అన్నారు. వారికి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. తమ సేవలను మరింత సమర్థవంతంగా కొనియాడారు.

**డిఎన్‌రెడ్డి ఆసుపత్రిలో ఉచిత షుగర్ పరీక్షాకేంద్రం ప్రారంభం**

డాక్టర్స్‌డే సందర్భంగా జోగిపేటలోని డి.ఎన్.రెడ్డి ఆసుపత్రిలో సోమవారం పర్మనెంట్ షుగర్ పరీక్షాకేంద్రాన్ని ప్రారంభించారు. లయన్స్‌క్లబ్ ప్రోగ్రాం ఛైర్మెన్ డాక్టర్ అనంతరెడ్డి ఆధ్వర్యంలో పర్మనెంట్ ఉచిత షుగర్ పరీక్షా కేంద్రం కొనసాగనుంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. ప్రతి శనివారం ఉదయం 8గంటల నుంచి 1గంటల వరకు పరీక్షలు చేస్తారని డాక్టర్ అనంతరెడ్డి తెలిపారు.

## ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

### -ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

**రాయపోల్ జూలై 1 ప్రభాతవార్త :** సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర యనలేనిదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డిలు అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాస్కర్‌రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పని సరిగ్గా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సవ్వ, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, ఉపాధ్యాయులు వివిధ పారీల నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర శర్మ, వెంకటనర్సింహారెడ్డి, కల్లూరి శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, కర్నాల సత్యనారాయణ, దయాకర్‌రెడ్డి, ఇప్ప దయాకర్, మధు, బుజ్జి, మహేష్‌గౌడ్, రాజానర్స్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు తెలుపుతున్న సిఐ కేశవులు

## చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

### -సొత్తు స్వాధీనం

**పాపన్నపేట, జులై 1, ప్రభాతవార్త:** జూన్ 24న అర్ధరాత్రి మండల కేంద్రమైన పాపన్నపేటలోని వీరభద్ర కిరాణా కొట్టు గోడకు కన్నం వేసి నగదు బంగారాన్ని చోరీ కేసును పోలీసులు చేదించారు. మెదక్ రూరల్ సిఐ కేశవులు కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. టేక్మాల్ మండలం ఎల్లంపల్లికి తండాకు చెందిన దేవసోత్ రాజు, బట్టులు దుకాణంలోని నగదును, బంగారాన్ని, ఎల్ఈడి టీవి, డివీర్‌లను చోరీ చేశారన్నారు. దొంగలు తమ వెంట తెచ్చుకున్న గునపాన్ని, బ్లూటూత్ ఇయర్ ఫోన్ దుకాణంలోనే వదిలేసి నడుచుకుంటూ తమ ఇళ్లకు పరారయ్యారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు సంఘటన స్థలంలో లభ్యమైన నిందితుల వస్తువుల ఆదారంగా ఇద్దరు నిందితులను గుర్తించి సోమవారం నింధితులను అదుపులోకి తీసుకుని 2 తులాల వెండ నాణేలు, 14వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు గతంలో సైతం పలు చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. కేసును చేధించిన ఎస్ఐ నరేష్, కానిస్టేబుల్‌లను సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

# రసాయనాలను వదులుతున్న కర్మాగారం

**చౌటకూరు, జులై 1, ప్రభాతవార్త:** రైతును రాజు చేయాలని బీడు భూములను సాగులోకి వచ్చేలా ప్రభుత్వాలు పెద్దపీట వేస్తుంటే కార్పొరేట్ పరిశ్రమలు సాగులోఉన్న భూములు బీడుభూములుగా మారేలా చేస్తున్నాయి. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన చౌటకూరు, పోసంపల్లి నగ్రామశివారులో గణపతి షుగర్ కర్మాగార యాజమాన్యం యో ప్యుయల్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకుంది. పరిసర గ్రామాల రైతుల అభిప్రాయాలను సేకరించకుండానే అధికార, అర్థబలంతో కంపెనీ నిర్మాణానికి అనుమతులు అందుకుని కర్మాగారాన్ని స్థాపించారు. తమ భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని ఆశించిన రైతుల ఆశయాలను అడియాశలయ్యేలా కర్మాగారం వ్యర్థాలను విడుదల చేస్తోంది. కర్మాగారం విడుదల చేస్తున్న వ్యర్థాలతో పరిసర గ్రామాల్లోని భూములు, నీరు, గాలి కలుషితం కావడంతో పంటలు పండక, మూగజీవాలు, ప్రజలు అనారోగ్యాలకు గురవుతూ నరకయాతన అనుభవిస్తున్నారు. సంగారెడ్డి మండలంలోని ఫసల్‌వాది గ్రామ శివారులోని మంజీరా వాగు పక్కన గల గణపతి షుగర్ కర్మాగారంలో చెరుకును వలిచి ఆ చెరు రసం ద్వా చెక్కరను తయారు చేస్తారు. రసం పోయాక మిగిలిన చెరుకు పిప్పితో మోలాసిస్ కెమికల్‌ను తయారు చేస్తారు. తయారైన కెమికల్‌తో స్పిరిట్ తయారవుతుంది. కర్మాగారం చుట్టూ 5వందల ఎకరాల్లోని భూమి సాగులో ఉంది. కర్మాగారం వదులుతున్న కెమికల్ ద్వార విడుదలయ్యే వ్యర్థ రసాయన జలాలను కంపెనీ చుట్టూ పక్కల వ్యవసాయ పొలాలకు విడుదల చేస్తున్నారు. వ్యర్థ జలాలు భూముల్లోకి చేరుకోవడంతో రైతులు కార్మగార యాజమాన్యంపై పలుమార్లు ఆగ్రహం, అసహనం వ్యక్తంచేస్తూ బోర్డు అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు రైతులకు అనుకూలంగా స్పందించకపోవడంతో రైతులు విచారం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్మాగార వదులుతున్న వ్యర్థాలతో చౌటకూరుతోపాటు పోసానిపల్లి, ఉప్పరిగూడెం, బొమ్మరెడ్డిగూడెం, లక్ష్మీసాగర్ తండా ప్రజలు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. వ్యర్థాలను వదులుతుంటంతో భూగర్భ జలాలు కలుషితం కావడంతో మూగజీవాలు ఆ నీటిని తాగి మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము ఆరుగాలం కష్టించి పండిస్తున్న పంటల దిగుబడి పూర్తిగా అధిగమించాయని, పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల్లో కూరుకుపో తున్నానని రైతులు కన్నీరు కారుస్తున్నారు. ఆర్థికంగా సమస్యలకు గురికావడంతో పాటు అనారోగ్యానికి గురవుతున్నామని ప్రజలు విచారం వ్యక్తంచేస్తున్నారు.






గణపతి షుగర్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పక్కన కర్మాగారం వదులుతున్న వ్యర్థాల దృశ్యం

## విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

**మర్కుక్, జూలై 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం కృషి ఫౌండేషన్ అమరసింహ సౌజన్యంతో పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు నోటుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా దాత అమరసింహను ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, మాజీ సర్పంచ్ భాగ్య బాల్‌రాజు, మాజీ ఉపసర్పంచ్ కనకయ్య, ఉపాధ్యాయులు శ్రీశైలం, కుమార్, రేణుక, అన్నపూర్ణ, కవిత, విద్యార్థులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జూలై 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి మల్లేశం అనారోగ్యంతో బాధపడుతూ పది రోజుల క్రితం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్‌గౌడ్ సోమవారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ అశోక్, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు జాలని బాల్‌నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు చాట్లపల్లి బాల్‌నర్సయ్య, కొండ గాలేష్, నాయకులు ర్యాకం యాదగిరి, లక్ష్మయ్య, మల్లేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటిన కార్పొరేటర్



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూలై 1, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సోమవారం కార్పొరేటర్ కమ్యూనిటీ భవనం చుట్టూ, పరిసరాల్లో మొక్కలు నాటారు. కాలనీ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు కార్పొరేటర్ పుష్పనగేష్ తన సొంత నిధులతో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జగన్నాథ్‌రెడ్డి, చంద్రశేఖర్ గుప్త, రాజిరెడ్డి, తిరుమల్‌గౌడ్, రమేష్, వసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్‌లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**సంగారెడ్డి టౌన్, జులై 1, ప్రభాతవార్త:** విద్యా సంస్థలకు చెందిన బస్సు డ్రైవర్‌లకు డంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని, మద్యం సేవించినట్లు తేలితే డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు బస్సులను సీజ్ చేస్తామని జిల్లా ఎస్పి సిహెచ్ రూపేస్ చెన్నూరి హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, జిల్లాలోని పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సుమన్, లాలు నాయక్ ఆధ్వర్యంలో బస్సు డ్రైవర్లకు డంక్ అండ్ డ్రైవర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ విద్యాసంస్థల యాజమాన్యం తమ బస్సు డ్రైవర్లు మద్యం సేవించకుండా బస్సులు తోలేలా చూసుకోవలన్నారు. ప్రతి డ్రైవర్‌కు ముందుగా డంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాకే బస్సును తోలేందుకు అనుమతించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు.

## అప్పాజిపల్లిలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రారంభం



మాట్లాడుతున్న మల్లేశంగౌడ్

**కొల్చారం, జూలై 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామంలో సోమవారం లారీ ఓనర్స్ అసోసియేషన్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు నాయిని వెంకట్‌గౌడ్(గజిని)లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగులగారి మల్లేశంగౌడ్ మాట్లాడుతూ అప్పాజిపల్లి గ్రామంలో లారీ యాజమానులు ఏకమై లారీ ఓనర్స్ అసోసియేషన్‌గా ఏర్పడటం సంతోషకరమైన విషయమన్నారు. నాయిని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ కొల్చారం మండలంలో లిక్కర్ గోదాం మాత్రమే ఉండేదని, ప్రస్తుతం రెండు పారా బాయిల్డ్ రైస్‌మిల్లులు ఏర్పడటంతో లారీ యజమానులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధన్‌రాజ్, నర్సింలు, గోపాల్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశం, ఉపాధ్యక్షులు అక్రమ్, జనరల్ సెక్రటరీ మహేష్, సహాయ కార్యదర్శి రమేష్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు శేఖర్, కుమార్, మల్లేష్, గణేష్, భూమేష్, యాదగిరి, రమేష్, శ్రీహరి, నర్సింలు, రమేష్‌గౌడ్, ఏగొండ, యాదగి

## వైద్యులు దైవంతో సమానం

**కొండపాక, జూలై 1, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మను ఇస్తారని ఉమ్మడి కొండపాక మండల వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల రాజు అన్నారు. సోమవారం కుకునూరుపల్లి పిహెచ్‌సిలో డాక్టర్స్ డే సందర్భంగా హెచ్‌వి సుజాతను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ వేముల శివప్రసాద్, కోశాధికారి కాపర్తి రాజ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు కొమురవెల్లి, పిహెచ్‌సి సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## తిరుమల వైన్స్‌లో చోరీ

### -మరో మూడు దుకాణాల్లో దొంగతనానికి యత్నించిన దొంగలు




చోరీ చేసిన వైన్ షాపును పరిశీస్తున్న సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ నవతాగౌడ్

**వెల్దుర్తి, జూలై 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఏకకాలంలో గుర్తు తెలియని దుండగలు ఓ వైన్స్‌షాపు, కిరాణ, బేకరీ, సెల్‌ఫోన్ దుకాణంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులో నుండి కాపర్ కాయలను ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. దుండగలు సీసీ సీటీ మానిటర్, హార్డ్‌డిస్క్‌లను కాల్చివేసి గుర్తుపట్టకుండా ప్రయత్నాలు చేశారు. తిరుమల వైన్స్ పక్కన మెట్ల దగ్గర కన్నం వేసి లోనికి వెళ్లి రూ.31 వేల నగదు, 59 వేల విలువ గల మద్యం బాటిళ్లను దొంగలించారు. అలాగే సీసీ టీవీ మానిటర్, హార్డ్‌డిస్క్‌లను కాల్చివేశారు. అలాగే సాయి రైస్‌మిల్స్ పక్కన ఉన్న 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసంచేసి కాపర్‌కాయలను ఎత్తుకెళ్లారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద గల దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన శేఖర్ కిరణా దుకాణంతోపాటు, బేకరీ, సెల్‌ఫోన్ దుకాణాల్లో దొంగతనానికి విఫలయత్నాలు చేశారు. తిరుమల వైన్స్‌కు చెందిన సురేష్ ఫిర్యాదు చేయడంతో వైన్స్‌కు తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, స్థానిక ఎస్ఐ నవతాగౌడ్‌లు చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ రంగ కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ దొంగలు ఎంతటి వారినైనా పట్టుకుంటామని, దొంగల కోసం పోలీసులను రెండు టీమ్‌లుగా చేశామని, సీసీ టీవీ ఫుటేజీల్లో ఇద్దరిని గుర్తిస్తున్నామని తెలిపారు. దొంగతానికి పాల్పడ్డవారిని విడిచే ప్రసక్తే లేదన్నారు. నిరుద్యోగం లేని ప్రాంతాల్లో యువత చెడుదారిన పడి దొంగతనాలు చేయడం జరుగుతుందని, అలా కాకుండా వారు ఉపాధి మార్గాలను ఎంచుకోవాలన్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామన్నారు.